క్లుప్తంగా

భక్తిశ్రద్ధలతో గోపాలకాల



పూజలు చేస్తున్న భక్తులు

కౌటాల: మండల కేంద్రంలోని సదాశివపేట శివాలయంలో సోమవారం భక్తులు భక్తిశ్రద్ధల తో గోపాలకాల నిర్వహించారు. ఈ సందర్భం గా భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశా రు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భ క్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు అంబెద శం కరయ్య, సంతోష్, భక్తులు పాల్గొన్నారు.

పోలీసులకు సన్మానం



సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కౌటాల: మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో సోమవారం కౌటాల సీఐ ముత్యం రమేశ్‌ను కాంగ్రెస్ మండల నాయకులు సన్మానించారు. కౌటాల సీఐగా ఇటీవల బాధ్యతలు స్వీకరిం చిన రమేశ్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. శాంతి భద్రతల పరిరక్షణకు అందరు సహక రించాలని సీఐ పేర్కొన్నారు. అనంతరం ఉత్తమ ఎస్సైగా ప్రశంసా పత్రం అందుకున్న కౌటాల ఎస్సై మధుకర్‌ను బీఆర్ఎస్ నాయకు లు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బసర్కార్ విశ్వనాథ్, నాయకు లు తిరుపతి, అశోక్, గట్టయ్య, ఆత్మారాం, బాపు, రవీందర్‌గౌడ్, గట్టయ్య, అజ్మత్, నాగ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న ఎస్సైకి..

సిర్పూర్(టి): మండల ఎస్సైగా బాధ్యతలు నిర్వహించి బదిలీపై వెళ్తున్న ఎస్సై దీకొండ రమేశ్‌ను సోమవారం ఘనంగా సన్మానిం చారు. కాగజ్‌నగర్ డీఎస్పీ కరుణాకర్, సీఐ ముత్యం రమేశ్, సిర్పూర్ (టి)నూతన ఎస్సై కమలాకర్, కౌటాల ఎస్సై మధూకర్‌తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత



పట్టుకున్న రేషన్ బియ్యంతో పోలీసులు

చింతలమానెపల్లి: మండలంలోని రవీంద్రనగ ర్, బాలాజీఅనుకోడ గ్రామాల నుంచి సోమ వారం అక్రమంగా తరలిస్తున్న 27 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు ఎస్సై ఇస్లావత్ నరేశ్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని బూరెపల్లి గ్రామానికి చెందిన నక్క రవి, పెరుగు తిరుపతి అనే వ్యక్తు లు ద్విచక్ర వాహనంపై 4 క్వింటాళ్ల రేషన్ బియ్యం తరలిస్తుండగా బాబాపూర్ గ్రామం సమీపం పోలీసులు పట్టుకున్నారు. మండలం లోని బాలాజీ అనుకోడ గ్రామానికి చెందిన రైతు శంకర్ అనే వ్యక్తి బొలెరో వాహనంలో 23 క్వింటాళ్ల రేషన్ బియ్యం తరలిస్తుండగా రవీంద్రనగర్ వద్ద పోలీసులు పట్టుకున్నారు. ఆయా ఘటనల్లో రెండు ద్విచక్ర వాహనాలు, బొలెరో వాహనాన్ని సీజ్ చేసి రేషన్ బియ్యం స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. నక్క రవి, పెరుగు తిరుపతి, రైతు శంకర్‌లపై కేసు లు నమోదు చేసినట్లు ఎస్సై వివరించారు.

ముత్నూర్‌లో క్యాండిల్ ర్యాలీ



క్యాండిల్ ర్యాలీ నిర్వహిస్తున్న ఆర్ఎంపీలు

ఇంద్రవెల్లి: కోల్‌కత్తాలో విధుల్లో ఉన్న డాక్టర్‌పై అత్యాచారం చేసి, హతమార్చిన నిందితులను కఠినంగా శిక్షించాలని సోమవారం మండలం లోని ముత్నూర్ గ్రామంలో యువకులు ప్రధాన రహదారిపై క్యాండిల్ ర్యాలీ నిర్వహిం చారు. పోచ్చమ్మతల్లి నుంచి కుమురం భీం విగ్రహం వరకు క్యాండిల్ ర్యాలీ నిర్వహిం చారు. గ్రామ పటేల్ హెరేకుమ్ర జంగు, యువ కులు ఆత్రం రాంచందర్, కేంద్రే గణేశ్, కాంబ్లే బాలాజీ, అనిల్, దుర్వ రమణ, శివాజీ తదిత రులు ఉన్నారు.

దుండగులను కఠినంగా శిక్షించాలి

ఎదులాపురం: వైద్యురాలిపై అత్యాచారం, హత్యకు కారకులైన దుండగులను కఠినంగా శిక్షించాలని ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కార్యదర్శి మడవి రేణుక, సీపీఐ ఎంఎల్ ఆదిలాబాద్ మండల కార్యదర్శి కుమ్ర అశోక్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని కొమరం భీం భవనంలో సోమవారం విలేకరులతో మాట్లాడారు. నాయకులు సురేశ్, వసంత రావు, బుచ్చిరాం, వనిత, సావిత్ర, లక్ష్మి, రుక్మ తదితరులు పాల్గొన్నారు.

వాళ్లిచ్చిందే మందు..!

కౌటాల మండలం గుండాయిపేట గ్రామంలో జ్వరాలతో జాడె పూజ, బోయర్ కాళిదాస్‌లు ఇటీవల మృతి చెందారు. దీనిపై డీఎంహెచ్‌వో తుకారాం భట్ ఇతర అధికారులతో కలిసి గ్రామంలో విచారణ చేపట్టారు. గ్రామంలో జ్వరాలు, ఇతర వ్యాధులు రాగా ఆర్ఎంపీలు ఇష్టారీతిన వైద్యం చేస్తున్నారని గ్రామస్తులు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. దీంతో ఆర్ఎంపీ క్లినిక్‌లో అధికారులు తనిఖీలు చేయగా నాలుగు నెలల క్రితం గడువు ముగిసిన రెండు సిరప్‌లు గుర్తించారు. క్లినిక్‌లో ఆయుర్వేదం, అల్లోపతి, హోమియో మందులను సైతం గుర్తించారు. స్థానిక మెడికల్ షాపులో తనిఖీ చేయగా భారీ మొత్తం లో మందులు స్టోర్ చేసి ఉండడం, ఎలాంటి పేర్లు లేకుండా చిట్టీల మీద ప్రిస్క్రిప్షన్ రాసి ఉండడాన్ని గుర్తించారు.



గుండాయిపేట మెడికల్‌షాపులో తనిఖీ చేస్తున్న అధికారులు (ఫైల్)

- విచ్చలవిడిగా మెడికల్ షాపుల ఏర్పాటు
- ఇష్టారీతిన మందులు అంటగడుతున్న వైనం
- అర్హతకు మించి వైద్యం చేస్తున్న ఆర్ఎంపీలు
- పట్టించుకోని అధికారులు

కౌటాల: ప్రభుత్వ నిబంధనలు బేఖాతరు చేస్తూ అమాయక ప్రజల ప్రాణాలతో మెడికల్ షాపుల నిర్వాహకులు చెలగాటమాడుతున్నారు. నిబంధ నల ప్రకారం ఫార్మసిస్టుల సమక్షంలో మందులు విక్రయించాల్సి ఉండగా చాలా చోట్ల దీనికి విరుద్ధం గా ఫార్మసిస్టులు లేకుండా విక్రయాలు జరుపుతూ కాలం చెల్లిన మందులతో ప్రజల ఆరోగ్యాన్ని ప్రశ్నార్థకంగా చేస్తున్నారు. అలాగే గ్రామాల్లో ఆర్ ఎంపీలు అర్హతకు మించి వైద్యం చేస్తూ ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుతున్నారు.

మెడి'కిల్' షాపులు

జిల్లాలోని చాలా మెడికల్ షాపుల్లో మందుల విక్ర యాలు నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్నా యనే ఆరోపణలున్నాయి. వైద్యులు రాసిన మం దుల చీటీ ఉంటేనే రోగులకు ఔషధాలు విక్రయిం చాల్సి ఉంటుంది. కానీ కొన్ని మెడికల్ దుకాణాల్లో చీటీ లేకుండానే విక్రయాలు చేస్తున్నారు. మందులు అమ్మినప్పుడు తప్పనిసరిగా రశీదు ఇవ్వాల్సి ఉండ గా ఎవరూ పాటించడం లేదు. జ్వరం, జలుబు, తలనొప్పి, చిన్న పిల్లలకు సంబంధించిన టానిక్ లు, యాంటీబయాటిక్స్ విక్రయాలు జరుపుతూ పెద్ద ఎత్తున లాభాలు గడిస్తున్నారు. ఏదైనా అనా రోగ్య సమస్య చెబితే.. అవసరం లేని ఒకే త రహా మందులను లాభాల కోసం అంటగడుతున్నారు.

ఆర్ఎంపీలదే హవా..

కొంతమంది ఆర్ఎంపీలు గ్రామాల్లో అర్హతకు మిం చి చికిత్స చేస్తున్నారు. కొంతమంది క్లినిక్‌లలో ఏకం గా శస్త్రచికిత్స చేసేస్తున్నారు. ఆర్ఎంపీల వైద్యం కారణంగా జిల్లాలో పలువురు మృతి చెందిన సం ఘటనలు ఉన్నాయి. రోగులకు సకాలంలో ప్రథమ చికిత్స అందించి పెద్దాస్పత్రులకు పంపించాల్సిన ఆర్ఎంపీలు హద్దులు దాటి వైద్యం చేస్తున్నారు. కొందరు ఆర్ఎంపీలు ఇష్టారాజ్యంగా క్లినిక్‌లు ఏర్పాటు చేసుకొని వైద్యం అందిస్తుండగా.. మరి కొందరు రోజూ ఉదయం, సాయంత్రం ద్విచక్ర వాహనాలపై బ్యాగులు ధరించి గ్రామాల్లో పర్యటిం చి వైద్యం అందిస్తున్నారు. జ్వరాల బారిన పడిన వారికి ఏకంగా సెలైన్ ఎక్కిస్తున్నారు. కొందరు ఆర్ ఎంపీలు క్లినిక్‌ల పక్కనే మెడికల్ షాపులు ఏర్పాటు చేసి ఇష్టానుసారంగా మందులు విక్రయిస్తున్నారు. మరికొందరు ఆర్ఎంపీలు తమకు తెలిసిన ప్రైవేటు ఆసుపత్రులకు రోగులను రెఫర్ చేసి ఆసుపత్రుల యాజమాన్యాల దగ్గర 20 నుంచి 30 శాతం కమీషన్ తీసుకుంటున్నారు. ప్రజారోగ్యం దృష్ట్యా అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న ఆర్ఎం పీల క్లినిక్‌లు, మెడికల్‌షాపుల్లో తనిఖీలు చేపట్టి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



మందులు

అర్హత లేకున్నా..

మెడికల్ షాపుల నిర్వాహకులు అవస రానికి మించి యాంటీబయాటిక్స్, ఇతర ఔషధాలను అంటగడుతున్నారు. దీంతో జిల్లాలో రోజురోజుకూ కిడ్నీ సంబంధిత సమస్యల బాధితులు పెరుగుతున్నారు. జిల్లాలో 200లకు పైగా మెడికల్ షాపులు ఉండగా పదో తరగతి, ఇతర విద్యార్హతల తో షాపులను నిర్వహిస్తున్నారు. అర్హత కలిగిన వారి సర్టిఫికెట్‌ను దుకాణంలో ఉం చి అర్హత లేని వారే మెడికల్ షాపులను నడిపిస్తున్నారు. తనిఖీ చేయాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవ హరిస్తున్నారు. ఇక వైద్యశాఖ నుంచి అధికారులు తనిఖీలకు వచ్చేటప్పుడు కొం దరిచ్చే ముందస్తు సమాచారంతో దుకాణాలు మూసి వేస్తున్నారు.

బురదలోనే ప్రయాణం..!



బురద రోడ్డుపై వెళ్తున్న ప్రజలు

- మేరగూడ వాసులకు తప్పని తిప్పలు
- 5 కిలోమీటర్లు కాలినడకతో నరకయాతన
- 108 అంబులెన్సు రాని దుస్థితి
- పట్టించుకోని అధికార యంత్రాంగం

పెంచికల్‌పేట్: ఏళ్లుగా ప్రభుత్వాలు మారు తున్నా, పాలకులు మారుతున్నా గిరి గ్రామాలు మౌలిక వసతులకు నోచుకోవడం లేదు. విద్యా, వైద్యం, రవాణా వ్యవస్థలను మెరుగుపర్చడా నికి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తున్నా మని ప్రభుత్వాలు, ప్రజాప్రతినిధులు చెబుతున్నా క్షేత్రస్థాయిలో సమస్యలు పరిష్కారం కావడం లేదు. ఎల్కూర్ గ్రామపం చాయితీ పరిధిలోని మేరగూడ గ్రామంలో 35 కుటుంబాలు ఉన్నాయి. గ్రామానికి రోడ్డు లేక పోవడంతో ఏటా వానాకాలంలో ఎల్కూర్ గ్రామానికి చేరుకోవడానికి సుమారు 5కిలోమీట ర్లు బురద రోడ్డులో ప్రయాణిస్తున్నారు. అత్యవ సర పరిస్థితుల్లో ఎడ్ల బండ్లపైన ప్రాణాలను అర చేతిలో పెట్టుకొని ప్రయాణం సాగిస్తున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కాలం ఏదైనా కాలినడకే..

కాలం ఏదైనా గ్రామస్తులకు కాలినడక తప్పడం లేదు. గ్రామానికి చెందిన నలుగురు విద్యార్థులు మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లకు సుమారు 6 కిలోమీటర్ల మేర కాలినడకనే చేరుకుంటున్నారు. ప్రతీ నెల రేషన్ బియ్యం, వృద్ధాప్య పిం ఛన్‌ల కోసం గ్రామస్తులు పంచాయతీ కార్యాలయాలకు ఎడ్లబండ్లు, కాలినడక ద్వారా చేరుకుంటున్నారు. అత్యవసర సమయంలో కనీసం గ్రామానికి 108 కూడా వచ్చే అవకాశం లేదని, ఏళ్లుగా ఇవే కష్టాలు అనుభవిస్తున్నామని గ్రామస్తులు వాపోతున్నారు.

అధికారులు పట్టించుకోవడం లేదు



రోడ్డు లేక అనేక ఇబ్బందులు పడుతు న్నామని పలుమార్లు జిల్లాస్థాయి అధికారు లకు విన్నవించినా పట్టించుకోవడం లేదు. రోడ్డు సౌకర్యం లేక నిత్యం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. ఇప్పటికై నా అధికారులు స్పందించి గ్రామానికి రోడ్డు నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసు కోవాలి. – శివ ప్రసాద్, మేరగూడ

ఎడ్లబండ్లలో వెళ్తున్నాం..



అనారోగ్యానికి గురైతే అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని మండల కేంద్రానికి ఎడ్ల బండ్ల లో వెళ్తున్నాం. అత్యవసర సమయంలో కూడా గ్రామానికి 108 అంబులెన్స్ రాలేని దుస్థితి ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి గిరి గ్రామానికి రోడ్డు నిర్మించాలి. – ఒండ్రె అమత, మేరగూడ

బాధిత కుటుంబానికి పరామర్శ

పెంచికల్‌పేట్: మండలంలోని ఎల్కూర్ గ్రామానికి చెందిన సిడాం శ్రీనివాస్ ఆదివారం పిడుగుపడి మృతి చెందగా బాధిత కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సోమవారం పరామర్శిం చారు. బాధిత కుటుంబానికి రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేశారు. కుటుంబానికి అండగా ఉం టామని భరోసా ఇచ్చారు. ఆయన వెంట మాజీ సర్పంచ్‌లు రాజన్న, సంజీవ్, మాజీ కోఆప్షన్ సభ్యుడు సాజీద్ ఉన్నారు.

బీజేపీ నాయకుల పరామర్శ

బాధిత కుటుంబాన్ని మాజీ జెడ్పీటీసీ బీజేపీ నాయ కుడు పాల్వాయి సుధాకర్ రావు పరామర్శించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప

ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షుడు జునుగరి మధుకర్, బండి ప్రభాకర్, కృష్ణమూర్తి, రవీందర్, సత్తన్న, శ్రీకాంత్, శోభన్, సాయికిరణ్, వెంకన్న, సంతోష్, హన్మగౌడ్ తదితరులు ఉన్నారు.

భక్తిశ్రద్ధలతో ఏకాదశ దీక్షలు

ఆసిఫాబాద్‌అర్బన్: పవిత్ర శ్రావణమాసం పురస్కరి ంచుకొని సోమవారం జిల్లా కేంద్రంలోని కేస్లాపూర్ హనుమాన్ ఆలయంలో 100 మంది హనుమాన్ భక్తులు ఏకాదశ దీక్షలు స్వీకరించారు. అర్చకులు ఒజ్జల శిరీష్‌శర్మ స్వామివారికి గణపతిపూజ, నవగ్ర హపూజ, అభిషేకం, అష్టోత్తర శతనామావళి నిర్వ హించారు. దీక్షా సమయంలో పాటించాల్సిన నియ మ నిబంధనలను అర్చకులు స్వాములకు వివరిం చారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతి నిధులు పిన్నా వివేక్, శ్రీనివాస్, మధు, తేజ, నారాయ ణమూర్తి, సుధాకర్, జీవన్, భక్తులు పాల్గొన్నారు.

సామూహిక యజ్ఞోపవీతధారణ

శ్రావణ జంధ్యాల పౌర్ణమి పురస్కరించుకొని సోమ వారం జిల్లా కేంద్రంలోని కేస్లాపూర్ హనుమాన్ ఆలయంలో భక్తులు సామూహిక యజ్ఞోపవీతధార ణ కార్యక్రమాన్ని చేపట్టారు. అర్చకులు శిరీష్ శర్మ ఆధ్వర్యంలో గణపతిపూజ, కల్ష గణపతిపూజ అ మ్మవారికి అభిషేకం, సామూహిక యజ్ఞోపవీతధార ణ చేశారు. తీర్థప్రసాద వితరణ చేపట్టారు. అనం తరం ఆలయ ప్రాంగణంలో వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.



మాల ధరిస్తున్న భక్తులు

కాగజ్‌నగర్‌రూరల్: పద్మశాలి సేవా సంఘం ఆధ్వ ర్యంలో సోమవారం పట్టణంలోని ఓల్డ్‌కాలనీలోని శ్రీ ఉమామహేశ్వర మార్కండేయ దేవాలయంలో పద్మశాలి కులస్తుల సామూహిక యజ్ఞోపవీతధార ణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజాకార్యక్రమం, అభిషేకం , గాయత్రీయజ్ఞం నిర్వహించారు. పద్మశాలి సేవా సంఘం పట్టణ అధ్యక్షులు దాసరి వెంకటేశ్, ప్రధాన కార్యదర్శి కొంగ సంపత్‌కుమార్ తదితరు లు పాల్గొన్నారు.

ప్రయాణం.. ప్రమాదకరం



గిరిజన గ్రామాల ప్రజలు ఉప్పొంగుతున్న వాగుల్లో ప్రమాదకరంగా ప్రయాణాలు సాగిస్తున్నారు. సోమవారం కురిసిన వర్షానికి కెరమెరి మండలం నాగల్‌గొంది గ్రామానికి వెళ్లే దారిలోని వాగు ఉప్పొంగింది. రాఖీ కట్టేందుకు వివిధ ప్రాంతాల నుంచి ఆడపడుచులతోపాటు పలువురు జీపు లో గ్రామానికి బయలుదేరారు. ఈ క్రమంలో జీపు వాగులోని బండరాళ్ల మధ్య చిక్కుకుపోయిం ది. ప్రవాహం ఉండటంతో ప్రయాణికులు ఆందోళన చెందారు. కిందికి దిగి వాహనాన్ని నెట్టడం తో సురక్షితంగా ఒడ్డుకు చేరుకున్నారు. - కెరమెరి

ఘనంగా రక్షాబంధన్ వేడుకలు



దహెగాం: కల్వాడ పాఠశాలలో వేడుకలు



కౌటాల: అన్నయ్యకు రాఖీ కడుతున్న చెల్లి



కెరమెరి: రాఖీలు కడుతున్న చెల్లెలు

కెరమెరి: అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రాఖీ పౌర్ణమి పురస్కరించుకొని సోమవారం మం డలంలోని ఆయా గ్రామాల్లో అక్కాచెల్లెళ్లు, అన్నాత మ్ముళ్లకు రాఖీలు కట్టారు. సుదూర ప్రాంతాల నుం చి వచ్చిన సోదరీమణులు తమ సోదరులకు రాఖీలు కట్టి ఆశీర్వాదం తీసుకున్నారు.

దహెగాం: అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచిన రాఖీ పండుగ మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో ఘనంగా జరుపుకున్నారు. దూర ప్రాంతాల్లో ఉన్న అక్కా, చెల్లెళ్లు తమ సోదరులకు రాఖీలు కట్టేందుకు సొంతూళ్లకు వచ్చారు. మండ లంలోని కల్వాడ ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన హాట్కర్ మధూకర్ రాఖీలు కట్టారు.

ఆసిఫాబాద్‌అర్బన్: జిల్లా కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశుమందిర్‌లో సోమవారం రాష్ట్రీయ స్వయం సేవక్ (ఆర్ఎస్ఎస్) ఆధ్వర్యంలో రక్షా బంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గుర్రాల వెంక టేశ్వర్లు, శ్రీరామ్ సత్యనారాయణ, మధుకర్, వేణు గోపాల్, శ్రీనివాస్, సురేశ్, రమేశ్, జంజిరాల శ్రీనివాస్, సంతోష్, కార్తీక్, రాజు తదితరులు పాల్గొన్నారు.

కౌటాల: మండలంలోని అన్ని గ్రామాల్లో సోమ వారం రక్షాబంధన్ పండుగ ఘనంగా జరుపుకు న్నారు. అన్నతమ్ముళ్లకు అక్కాచెల్లెళ్లు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు.

లింగాపూర్: రాఖీ పండుగ పురస్కరించుకొని కేజీబీవీలో ఆదివాసీ కళ్యాణ్ పరిషత్ ఆధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు. సుదర్శన్, సరస్వతి ఉన్నారు.



లింగాపూర్: కేజీబీవీలో..

బెజ్జూర్: మండల వ్యాప్తంగా రాఖీ పౌర్ణమి వేడుక లను సోమవారం ఘనంగా నిర్వహించారు. అన్న చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ వేడుకల సందర్భంగా సోదరీమణులు అన్న, తమ్ముళ్లకు రాఖీలు కట్టారు.



బెజ్జూర్: రాఖీలు కడుతున్న సోదరీమణులు



కౌటాల: అన్నయ్యకు రాఖీ కడుతున్న చెల్లి



ఆసిఫాబాద్‌అర్బన్: రాఖీ కడుతున్న సోదరి

ఘనంగా సర్దార్ పాపన్నగౌడ్ జయంతి


బెజ్జూర్: మండల కేంద్రంలోని గౌడ సంఘం ఆధ్వ ర్యంలో సోమవారం సర్దార్ పాపన్న గౌడ్ జయంతి ఘనంగా నిర్వహించారు. పాపన్న గౌడ్ చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గౌడ సంఘం రాష్ట్ర నాయకుడు కొండ్ర జగ్గాగౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం జనగామ జిల్లా రఘునాథపల్లి గ్రామంలో జన్మించిన పాపన్నగౌడ్ బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఎంత గానో కృషి చేశారని కొనియాడారు. మండల అధ్య క్షుడు జిల్లాల సుధాకర్ గౌడ్, గౌరవ అధ్యక్షుడు తిరు పతి గౌడ్, ఉపాధ్యక్షుడు నాగభూషణం గౌడ్, కార్య దర్శి కార్తీక్ గౌడ్, సభ్యులు మురళి గౌడ్, అశోక్ గౌడ్, సురేశ్ గౌడ్, శరత్ గౌడ్, వెంకటేశ్ గౌడ్, కేశ గౌడ్, నాయకులు సామల తిరుపతి, జావిద్, రాజ న్న, బషీర్ ఖాన్, పోషన్న తదితరులు పాల్గొన్నారు.



నివాళులర్పిస్తున్న గౌడ సంఘం నాయకులు

ఎస్సీ వర్గీకరణ తీర్పును సవరించాలి

కౌటాల: ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇ చ్చిన తీర్పును సవరణ చేయాలని మహర్ సంఘం సిర్పూర్ నియోజకవర్గ అధ్యక్షుడు విశ్వనాథ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని బుద్ధ విహార్‌లో మహర్ సం ఘాల నాయకుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీక రణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ఆర్టికల్ 341 ప్రకారం రాజ్యాంగ బద్ధంగా లేదన్నారు. కొన్ని రాజకీయ పార్టీలు తమ రాజకీయ ప్రయోజనాల కోసం దళితులను విడదీయాలని చూస్తున్నాయని ఆరోపించారు. ఎస్సీ ఉపకులాలకు న్యాయం జరగాలంటే ప్రభుత్వం 59 ఎస్సీ ఉప కులాల జనగణన చేసి దమా షా ప్రకారం రిజర్వేషన్ ఫలాలు అందేలా చూడాలన్నారు. బందురావు, వెంక టేశ్, పాపయ్య, అశోక్, ఏమాజీ, శంకర్, దేవాజీ, ధన్‌రాజ్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాయకులు